మల్లన్న ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి ఆహ్వానాన్ని అందజేస్తున్న కోకాపేట యాదవ సంఘ ప్రతినిధులు

మణికొండ, ఫిబ్రవరి 16: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట గ్రామంలో ఈ నెల 25న నిర్వహించతలపెట్టిన మల్లన్న జాతర ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు యాదవ సంఘ పెద్దలు శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పూజా కార్యక్రమాలల్లో పాల్గొనేందుకు హాజరవుతానని యాదవ సంఘ పెద్దలకు తెలిపినట్టు యాదవ సంఘ ప్రతినిధి అరికె ఆంజనేయులు యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శివారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు హరిశంకర్, గణేష్, విశ్వనాథ్, మల్లేశ్, రాము యాదవ్, అరికె అంజయ్య, దాసరి సాయిలు, బల్ల కిష్టయ్యలు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి కల్యాణోత్సం

నర్కూడ గ్రామ పరిధిలోని అమ్మపల్లి (సీతా రామచంద్రస్వామి) ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సం అర్చుకుల వేద మంత్రాల మధ్యలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక బీఆర్ఎస్ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ నేపథ్యలంలో ఆయన మాట్లాడుతూ స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు పొందడం కోసం కల్యాణోత్సం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం స్వామి వారికి పల్లికీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌నాయక్, నీరటి శేఖర్ ముదిరాజ్, చందన్‌వెల్లి శ్రీనివాస్, నీరటి అశోక్, మహేష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణోత్సం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు.

– శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 16

రోగాల నియంత్రణకు ఎన్‌సీడీ స్క్రీనింగ్

నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ నియంత్రణలో భాగంగా 30 ఏండ్ల పైబడిన వారందరికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ చేస్తున్నామని అమీర్‌పేట్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ రేవతి తెలిపారు. శుక్రవారం యూసుఫ్‌గూడ బస్తీ దవాఖానను సందర్శించి వైద్య సేవలను పరిశీలించి రికార్డులను, ఆన్‌లైన్ ఎన్‌సీడీ నమోదును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీడీ పేషంట్లకు బీపీ, షుగర్ క్రమం తప్పకుండా పరీక్షించాలని, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్మయి శ్రీరంగ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

– జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 16

ఘనంగా రథ సప్తమి వేడుకలు

బంజారాహిల్స్‌లోని శ్రీ విజయ గణపతి ఆలయంలో రథ సప్తమి సందర్భంగా పూజలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16: రథ సప్తమి వేడుకలు ఖైరతాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వర కాలనీ డివిజన్ల పరిధిలోని ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజల్లో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయంలో రథ సప్తమి వేడుకల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. బంజారాహిల్స్ రోడ్ నం.14లోని శ్రీ విజయ గణపతి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

బీజేపీ నేతపై కేసు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 16: అనుమతి లేకుండా భారీ ర్యాలీ నిర్వహించిన బీజేపీ నాయకుడు వెల్లాల రామ్మోహన్‌పై ఎస్ఆర్‌నగర్ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. వైసీపీని వీడి కమలం గూటికి చేరిన వెల్లాల పోలీసుల నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా భారీగా వాహనాలతో ర్యాలీ చేశారు. బల్కంపేట్, బీకే గూడ, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట్ పరిసరాలన్నీ ట్రాఫిక్‌తో నిండిపోయాయి. ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయి జనం తీవ్ర ఇక్కట్లు పడ్డారు. అనుమతి లేకుండా చేసిన ర్యాలీతో ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వెల్లాల రామ్మోహన్‌తో పాటు అతని అనుచరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఆర్‌నగర్ ఎస్సై రవిరాజ్ తెలిపారు.